2

సచ్చిదానందుడు ఈశ్వరుడు [అహురా] అతడు తొలుత శిష్టశక్తిని [స్పేస్తో-మఇన్యు] దుష్టశక్తిని [అంగ్రో-మఇన్యు లేక అహ్రిమన్] సృజించాడు. ఈ రెంటి కలయికే ఈ ప్రపంచం దీనికి ఈశ్వరునందే ఉనికి ఈశ్వరునందే లయము

ఈశ్వరుడు నిరాకారుడు సమస్తకల్యాణ గుణములూ అతిడే.

అతని ముఖ్యగుణము లారు. ౧ అష్, ౨ వోహుమనో, ౩ క్షత్రవఇర్య, ౪ స్పేస్త ఆర్మఇతి, ౫ ఇఉర్వతాత్ ౬ అమృతతాత్

౧ అష్

అనగా ఋతము - సత్యము - సత్తు.

జగత్తులో జరిగే అంతటికీ ఇది మూల భిత్తి. ఈ అష్‌మీదనే అహురమజదీ అనగా ఈశ్వరుడు సుప్రతిష్ఠితుడు. బ్రహ్మాండ మంతా దీనిమీదే నిలిచిఉంది భగవంతుని సృష్టిసంకల్పానికి ఈ అష్ అనగా ఋతమే మూలం. సృష్టికిని ఇదే మూలం. ఈశ్వరేచ్ఛ ననువర్తించడానికిన్నీ, సృష్టికార్యానికి సాయపడడానికిన్నీ, విధిప్రకారం నడుచుకోవడానికిన్నీ మానవులకుకూడా ఇదే మూలం.

అష్ వహిశ్త శత-అష్ స్రయేత దరేసామ హ్వా పర్షఇరి హ్వా జమ్యాష్, హ మేమ్ హ్వా హుథష్-హోశథామ్

అన్నింటికంటే ఉత్తమమైన ఈసత్యం యొక్క సాహాయ్యంచేత ఓయీశ్వరుడా! మేము నీదర్శనభాగ్యం పొందగలనుదుము గాక! నిన్ను చేరగలనుదుము గాక! నీలో లయంపొందుదుము గాక

ఇదీ అష్. ఈ అష్‌ను లేక ఋతమును లేక సత్తును లేక సత్యాన్ని ఇట్లా ఎంత మథించినా దర్శనాలదాగట్లా పెట్టి కొట్టినా ఇది నలిగేదికాదు. ఋషులఋతమూ బౌద్ధుల ధమ్మమూ మహమ్మదీయుల ఇస్లామూ క్రైస్తవుల రైచుపస్ నెనూ ఇవన్నీ సబ్రహ్మచారులు. ఈరానీలు సత్యయాజకులని గ్రీక్ రాజులు సత్యనిర్ణయానికి ఇరాన్‌కు వస్తూ పోతూఉండేవారుట.

౨ వోహుమనో

అనగా మంచి మనస్సు. ఇది ఈశ్వరుని రెండోగుణం. ఈశ్వరుడు కల్యాణగుణుడు అతనిసృష్టి కల్యాణయుక్తం. మనుష్యుడు ఋతమార్గంలో నడవడానికి ప్రయత్నిస్తే కల్యాణకరమైన ఈవోహుమనో అతనికి సాయపడుతుంది. కల్యాణతమం యత్తే పశ్యామి...

౩ క్షత్రవఇర్య లేక శహ్రేర్‌వర్

అనగా పారమైశ్వర్యం దేవుడు విశ్వప్రభువు, భూమికే ఇట్టిప్రాభవం కర్దు. శహ్రేర్‌వర్ అమశాస్పద్ద ఆత్మయొక్క అసీమయూ అపారమూ అగుశక్తికి సంకేతం ఈ శహ్రేర్‌వర్ ధనరత్నాలకు అధిదేవత.

జరథుశ్త్ర

శ్రీ వేలూరి శివరామశాస్త్రి

ఈశక్తి ఎవనిలో ప్రవేశిస్తుందో వాడు పురుషార్థానికి సమర్థుడు

౫ స్పేస్త ఆర్మ ఇతి లేక అస్పన్దార్‌మద్

అనగా పవిత్రమైన సద్‌బుద్ధి

౫ ఇ ఉర్వతాత్ లేక ఖోర్‌దాద్

ఇది ఈశ్వరుని పరిపూర్ణత్వాన్ని సూచించే గుణం మనష్యునికికూడా ఆ పూర్ణత్వమే కామ్య

౬ అమృతతాత్

అనగా అమరత్వం.

ప్రతీకోపాసన

ఈశ్వరుని కాకారం లేదు. అతనిని ధ్యానించటం ఎట్లా? అంటే ఈ ఆరుగుణాలూ మంతవ్యాలూ నిదిధ్యాసితవ్యాలూ అని జరథుశ్త్ర అన్నాడు. ఐతే ఈఅష్ మొదలైనవికూడా డిటోగానే ఉన్నవే అంటే, అతడు అష్ అనగా ఋతానికి అగ్నిని ప్రతీకం చేశాడు. అగ్ని తనను ముట్టుకున్నవాణ్ణి తనవలె చేస్తుంది. దీని శిఖ ఎప్పుడూ పైకి పోతుంది ఈరెండుకారణాలవల్లా ఋతానికి చిహ్నంగా అతడు అగ్నిని పెట్టాడు ఇరుగువల్ల పారశీకులు ఆహతాగ్నులైనారు [ఆతశ-పర్‌స్త] అష్‌వహిశతి-అష్‌ది వేశత ఇవి అగ్నికి పేర్లు ఈరీతిగా ఇతని నిరాకారతత్వంలో ఉపాసకులకు గాను నిరాకారుడికి రూపకల్పన జరిగింది. మిగతాగుణాలకున్నూ జరిగింది

ఈ పొద్దుణ్యంలో అష్ అగ్నిగా ఆరాధింపబడ్డది రెండవ వోహుమనో అనగా ఈశ్వరుని కల్యాణమనస్సు వహుమన్ అనే దేవతగా ఆరాధించాలి. ఈదేవత కష్టకాలంలో ఉపాసకుడికి అడ్డం వస్తుంది మంచిమనస్సు మనష్యులయెడలనే కాక సమస్తజీవులయెడలా మంచిగానే ఉంటుంది కాబట్టి ఈదేవత పశువులకుకూడా అధిదేవత పశువులు బాగుండేటేకాని మనష్యులు బాగుండరు.

పారశీకులు స్వతహాగా మాంసభోజులయినా ప్రతిమాసమూ వహుమన్‌రోజున అనగా రెండోరోజున మాంసం ముట్టరు కొందరు శిష్టులు పడకొండవ నెలానెలా మాంసం తినరు. ఈ వహుమన్ దేవతలవల్ల మనస్సు మంచిదై అష్‌మార్గం అనగా సత్యమార్గం దొరుకుతుంది. జ్ఞానవృద్ధి ఔతుంది.

మూడో పారమైశ్వర్యం అనే గుణం శహ్రేర్‌వర్ అనేదేవత ఐంది దీని ఉపాసకుడు లోకకల్యాణానికి పూనుకుంటాడు. ఈ శహ్రేర్‌వర్ ధనరత్నాలకు అధిదేవత.

నాలుగోగుణమైన సద్బుద్ధి అస్పన్దార్‌మద్ అనేదేవతగా చెప్పబడ్డది ధర్మము నందు ఏకనిష్ఠ, శ్రద్ధ, అనన్యభక్తి ఈదేవత వల్లనే కలుగుతై, ఇది ధర్మానికి అధిష్ఠాత్రి పారశీకులు వదుకు ఐనప్పటినుంచీ ఈదేవతనే శరణుపొందుతారు. వదుకుకు నరజోత్ అని పేరు (నవజన్మ) భారతీయులర్చిస్తున్న పదమూ పారశీకుల నరజోత్ పదమూ సమానార్థకాలు ఈ అస్పన్దార్‌మద్ భూమికికూడా అధిదేవత, చచ్చి అందరూ ఈదేవత ఒడిలోకే పోతారు

ఈశ్వరుని ఐదవగుణమైన పరిపూర్ణత్వానికి అధిదేవత ఖోర్‌దాద్. ఈదేవత నీటికికూడా అధిదేవత దీనికి ఉగ్రిదాలమీద కూడా ఆధిపత్యం ఉంది.

ఆరవగుణమైన అమరత్వానికి ప్రతీక అమృతతాత్ ఇరదు మృత్యువుని పోగొట్టాడు పైచెప్పిన ఇ ఉర్వతాత్ ఈ అమృతతాత్తులు ఇద్దరూ కవలలు బుర్వేదులో అశ్వినులవలె అవెస్తాలో ఒకటిగా వస్తారు

ఈ ఆరుగురు దేవతలనూ మనవం చేయమని చెప్పడమేకాక జరథుశ్త్ర మరొక శక్తినికూడా చెప్పి దాని కొక దేవత్వం ఇచ్చాడు దాని పేరు స్రయేష - యజద్ (స్రయేష=సుశ్రూష యజద్ = యజనీయ) దైవభక్తి శ్రద్ధా సేవా ఇవన్నీ ఈ సుశ్రూషకు అర్థాలు ఈ స్రయేష యజద్ ఉపాసన ముక్తికి చేరున

ఓ పరమేశ్వరుడా! నీకృప ఎవనిమీద ప్రసరిస్తుందో వానికి వెంటనే స్రయేష-వహుమన్ ఈరెంటూ లభిస్తవి

అని జరథుశ్త్రి అంటాడు.

దర్శన దృష్టిలో

అవెస్తాను మూడు ముక్కలు చెయ్యచ్చు ౧ ఈశ్వరు డొకడే సత్తు మిగిలిందంతా అసత్తు ౨ ఈశ్వరుడు శిష్టదుష్టశక్తులను సృజించాడు వాని కలయికయే ప్రపంచం ౩ సృష్టికి ఈశ్వరునియందే స్థితిలయములు ఈరీతిగా ఇది వేదాంతదర్శనం

కొంద రాంగ్లేయులూ తదనుయాయులూ 'జరథుశ్త్ర ద్వైత' అని అంటారు ఇంతేకాక వీరిది సాంఖ్యదర్శనం అనికూడా అంటారు కారణం శిష్టదుష్టశక్తుల సంయోగంవల్ల ప్రపంచం ఆవిర్భవిస్తుం దని అవెస్తా అనడం. ఇదంతా భ్రాంతి.

సాంఖ్యం

'ఈశ్వరుడు తప్ప మరి యేమీ లేదు' అనేవాదం సృష్టిస్థితిలయాలను సమన్వయం చేయలేదు కలగలుపు కాని అద్వైత దర్శనం ఏదీ దీనిని సాధించలేదు. ఏతత్త్వాలు ఉంటే సృష్ట్యాదికం సాధిత మౌతుందో ఆతత్త్వాలు ఇరవైనాలుగు సాంఖ్యంలో. ఇవికాక పైతత్త్వం ఒకటి ఉంది అది పురుషుడు పురుషులు పలువురు ఈతత్త్వాన్ని ఈశ్వరు డని వ్యవహరించినా అతడు పురుషులలో ఒకడై ఈశ్వరత్వం కోలుపోయి పురుషుడే ఐ కూచుంటాడు ప్రకృతివికృతులు ౨౪. పురుషుడు ౧. వెరసి ౨౫ తత్త్వాలు. ఇది అసలు కాపిల సాంఖ్యం.

సాంఖ్యదర్శనం ముక్కారుగా పండింది. మహాభారతం శాంతిలో [౩౦౧-౩౧౮ అ] నూ చరకం-[శారీర-౧ అ] లోనూ ఇరవైనాలుగే తత్త్వాలు. [పురుషవర్జితంగా గృహీతా లని కొందరంటే అంటారు] సాంఖ్యకారికా కాపిల దర్శనాలలో ౨౫ తత్త్వాలు. వేదాంతదర్శన ప్రభావంవల్ల బహుపురుషులకు బదులు, ఈశ్వరుడు, పరమాత్మ, ఈ మెదలైన పేర్లతో పైఇరవైయైదు తత్త్వాలకంటె మరియొక తత్త్వమో అతత్త్వమో సత్తాయో కాని చెరుకు పంట పండింది. 'కాలార్కభక్షితం సాంఖ్యశాస్త్రం...' అని విజ్ఞానభిక్షు. ఈ మూడు రకాలలోనూ పురుషుడు కర్తా స్రష్టా కాడు, భోక్త. పురుషసాన్నిధ్యంలో ప్రకృతి జగతిగా పరిణమిస్తుంది.

'ఈశ్వరుడు తప్ప మిగిలిం దంతా అసత్తు' అని తత్త్వాంతరాన్ని నిషేధించింది అవెస్తా అవెస్తాలో ఈశ్వరుడే స్రష్ట.

జరథుశ్త్ర దర్శనం వ్రాయలేదు. అతడు ఋషి. ద్రష్ట. అందుకని వేదాంతదర్శనంలో వలెనే ఏమాయనో అతికించుకుని ప్రకృతి పురుషులకు నేతువు కట్టుకోవాలి, జరథుశ్త్ర నిక్కచ్చిగా ఏకతత్త్వవాది. అతడు ఇట్లా నిరాకార-ఏకేశ్వర-నాదియైనా నిత్యాగ్నిహోత్రి.

ఇరానీలు కర్మప్రవణులు. కాబట్టి జరథుశ్త్ర కర్మయోగంమీద మొగ్గు చూపాడు. అవెస్తాలో 'అహుణ్‌వఇర్య' అనేది అన్నిటికన్న దొడ్డ మంత్రం. "రాజులాగా (రాజు కంటెగూడా) ఋషికూడా తనతపోబలం చేత దొడ్డవాడు. ఎవ డీశ్వరుణ్ణి ఉద్దేశించి కర్మ చేస్తాడో అతనికి వహుమన్ అవశాస్పద్ద మేలు చేస్తాడు. లేనివాని కెవడు సాయపడతాడో ఈశ్వరశక్తి అతనికి సాయపడుతుంది".

ఇల్లా పరోపకారం చెయ్యమని దీనికి సువిచార సుకర్మ సువచనములకూడా చేర్చి (హుమత్ హుఖ్‌త్, హువర్‌శ్త్ జీవుడు స్వార్థం లేకుండా ఉపకరించడమే జీవన శిల్ప మని బోధించి జరథుశ్త్ర ఇరాన్ దేశంలో ఇంటింటా అగ్నిని వెలిగించి దానితోపాటు తానుగూడా వెలుగుతూ ఉన్నాడు.

శాంతారాం శకుంతల

విశిష్టతలేదు సరిగదా అంతా లోప భూయిష్ఠమే

కొడవటిగంటి కుటుంబరావు

శాంతారాంగారి "శకుంతల" చిత్రం తాలూకు పబ్లిసిటీలో ఈచిత్రం కేవలమూ కాళిదాసు రాసిన అభిజ్ఞాన శాకుంతల స్క్రిప్టుప్రకారంగానే తియ్యబడినంత అభిప్రాయం కలిగింది జనానికి. అయితే ఇది పొరపాటు. వెనక ఎన్నడో కాళిదాసు "అభిజ్ఞానశాకుంతలం" అనే శృంగారరస ప్రధానమైన నాటకం ఒకటి రాశాడు ఆ రసాని కేమీ ప్రాధాన్యం లేకుండా ఈనాడు శాంతారాంగారు "శకుంతల" అనే చిత్రం ఒకటి తీశారు

ఈచిత్రంతాలూకు కథలో మృగయార్థం కణ్వాశ్రమానికి వచ్చిన దుష్యంతుడు ఆశ్రమ మృగాన్ని బాణంవేసి కొడతాడు. ఇది చూసి శకుంతల ఆగ్రహంతో ఇంత పని చేసిన వేటకాణ్ణి వెతుక్కుంటూ ఒంటరిగా వస్తుంది. నాయికానాయకులు ఏకాంతంగా కలుసుకుంటారు. శకుంతల ఆగంతుకుణ్ణి సవినయంగా ఆహ్వానించి ఆతిథ్యం ఇవ్వక అతన్ని పిట్టలు కొట్టుకునేవాణ్ణి చూసినట్టు చూసి పోల్లాటపెట్టుకుంటుంది అతనిపేరైనా అడగదు దుష్యంతుడుకూడా ఆ ఆశ్రమం కణ్వమహర్షి దని తెలిసి, తాను కొట్టిన జింక ఆ ఆశ్రమానికి చెందిన దని విని తొట్రుపాటుగాని సంభ్రమంగాని చెందక శకుంతలతో, "నువు నన్ను ప్రేమకళ్లతో చూస్తున్నావు!" అంటాడు ఆమాటకు వేడెక్కి శకుంతల నీళ్లలో పడి ఈదటం మొదలుపెడుతుంది ఆతరవాత శకుంతలకు విరహంరావటమూ, దుష్యంతుడు శకుంతలయొక్క దజనుమంది చెలికత్తెల ఆశీర్వచనంవల్ల శకుంతలను గాంధర్వవివాహం చేసుకుని ప్రణయం నడపటమూ జరుగుతుంది ఆతరవాత దుష్యంతుడు పదివారాలలోగా శకుంతలను పిలిపించుకుంటానని వాగ్దానం చేసి వెళ్లిపోతాడు ఈలోగా దూర్వాసుడు వచ్చి శకుంతల ఆప్రమత్తతకు కోపించి దుష్యంతుడు శకుంతలను మరిచిపోయేటట్టు శపించి వెళ్లిపోతాడు ఈశాపంగతి ఎవరికీ తెలీదు, దీనికి ఎటువంటి ఉపసంహారమున్నూ జరగలేదు

కణ్వుడు శకుంతలస్థితి తెలుసుకుని ఆమెను దుష్యంతుడిదగ్గిరికి పంపించినప్పుడు దుష్యంతు డామెను గుర్తించడు. అప్పుడు శకుంతలకు కోపం వచ్చి తను అబల కాదని రుజువుచెయ్యటానికి ఎక్కడికో బయల్దేరి వెళ్లిపోతుంది పోతూపోతూ దారిలో కణ్వమహాముని కొక కేక వేసి, ఆయన ఆహ్వానాన్ని తిరస్కరించి, ఇంకా కొంత దూరం వెళ్లి తనతల్లి మేనకసహాయంకూడా తృణీకరించి నేరుగా మారీచమహాముని ఆశ్రమందగ్గిరికి పోయి, అక్కడ అందరి సహాయమూ తిరస్కరించి, తను సొంతచేతులతో కట్టుకున్న పిచ్చికగూడులాంటి ఇంటో అసహాయప్రసవం అవుతుంది. భరతుడు పుడతాడు.

ఇంతవరకూ శకుంతలలో శౌర్యపరాక్రమాలవాద ఘనమైన అభిప్రాయం ఉన్నట్టు కొంచెమైనా వ్యోతకంకాకపోయినా ఇక్కణ్ణించీ శకుంతల తన కొడుకు మహావీరుడు కావాలనే తీర్మానం ప్రకటిస్తుంది. ఆపిల్లవాడికి తల్లీ, తండ్రీ, గురువూ—అన్నీ తనే అయి, వాడికి ఈడుకుమించిన విలువిద్య నేర్పుతుంది. వాణ్ణి తండ్రిని స్మరించనివ్వక, స్వతహాప్రయోజకత్వం లేనివాణ్ణే తండ్రిఘనత చెప్పకుంటూరని భరతుడికి బోధిస్తుంది.

అటుపిమ్మట దుష్యంతుడికి బెస్తవాళ్లు చేపమింగిన ఉంగరం తెచ్చి ఇవ్వటమూ, శాపం మహాత్మ్యాన్ని లెక్కచెయ్యకుండా దుష్యంతుడు శకుంతలను జ్ఞాపకం తెచ్చుకోవటమూ, కొంతకాలానికి మేనక మాయపన్నాగంద్వారా ఇంద్రుడిచేత దుష్యంతుణ్ణి పిలిపించటమూ, దారిలో భరతుణ్ణి చూసి దుష్యంతుడితో భరతుడు యుతకగా మాట్లాడటమూ, తరువాత తననుక్షమాపణ వేడే దుష్యంతుడికి శకుంతల అతనినూటలే వప్పగించటమూ, అతని పశ్చాత్తాపం నిజమైనదని తెలుసుకుని మెత్తబడటమూ జరిగి కథపూర్తవుతుంది.

అంతా ఉత్తదే

పాతకథల్లోకూడా ఆధునికజీవితానికి పనికొచ్చే నీతు లున్నవని రుజువుచెయ్యటానికి తాను పాతకథ తీసుకుని చిత్రం తీసినట్టుగా శాంతారాంగారిమాటలు పత్రికల్లో వేశారు. ఆడది అసహాయగా ఉండనవసరం లేదని శకుంతలద్వారా శాంతారాంగారు నిరూపించారని ఒకపుకారుకూడా పుట్టింది. శకుంతలలో అటువంటినీతి ఏమీకనిపించదు.

మొదటిసంగతి దుష్యంతుడు శకుంతలని కావాలని విసర్జించలేదు. శాపం ఉంది. దుష్యంతుడు విసర్జించిన శకుంతలను అయినవాళ్లు విసర్జించలేదు. శకుంతలే అహంకారంకొద్దీ కణ్వుడిసహాయాన్నీ, మేనకసహాయాన్నీ తృణీకరించి, సమీపంలో ఎక్కడన్నా మకాం పెడితే మళ్లీ దుష్యంతుడు తనకోసం వెతకబోతాడని ముందుగా తెలిసిన దానల్లే, పడుతూ లేస్తూ వెళ్లి ఎక్కడో మారీచమహాముని ఆశ్రమంలో గూడుకట్టుకుంది. ఈనాటి జీవితంలో ఆడది ఈవిధంగా ప్రవర్తించలేదు. ఆమెను భర్త నిరాకరించే యెడల భర్తతోపాటు సమాజంకూడా ఆమెను నిరాకరిస్తుంది. (లేనిసత్కులో ఆడదానికి పెద్దదమ స్యేలేదు) అట్లా భర్తచేత, సంఘంచేత విడవబడ్డదానికి ఎటువంటి వాళ్లు ఆధార మవుతారో, ఉండేందుకు చిల్లుకూ, కట్టేబట్టకూ, తినేతిండికీ ఆమె ఎటువంటిపాట్లు పడవలసివస్తుందో మనం ఎరిగిన విషయమే ఆడదాని కసలుసమస్యే ఇదీ ఈసమస్యలు శకుంతలకు లేవు! మీగుమికిలి ఆడది మంత్రోసాని అక్కర్లేకుండా సుఖప్రసవం కావటంగూడా ఆవిధమనతికింద శాంతారాంగారు గణించినట్టు ఒకపొరపాటు అభిప్రాయంకూడా ప్రేక్షకులకు కలిగిస్తున్నది ఈ చిత్రం! ఇది కేవలమూ పొరపాటు ఎవరినీ ఖాతరచెయ్యని ఆడదానికికూడా సుఖప్రసవం కలక్కపోవచ్చు అమిత అబలక్కూడా సుఖప్రసవం కలగవచ్చు .. నీతిబోధించేవంక పెట్ట ఆడది సంఘాన్ని తృణీకరించి తన స్వప్రయోజకత్వంచేత ఏకాంతంగా కార్యసాధన చెయ్యగల దని నిరూపించటానికి శాంతారాంగారి కథికారంలేదు ఒక ఆడదినే కాదు- ఎంత పెద్ద మొనగాడుకూడా సంఘాన్ని ధిక్కరించి ఒంటరిగా డైనతర వాత ఆ వ్యక్తిదగ్గిర నేర్చుకోదగిన సాంఘిక నీతి ఏమీ ఉండదు. కాకపోయినా చిత్రాలద్వారా నీతిబోధ చెయ్యటంలో శాంతారాంగారు "కుంకా" లగాయతు ప్రతిచిత్రంలోనూ పప్పులో కాలు వేస్తూనే ఉన్నాడు ప్రపంచం హర్షిస్తూనే ఉంది

"శకుంతల"గురించి ఇతరవిషయాలంతగా ప్రత్యేకించి చెప్ప నవసరంలేదు ఆయన చిత్రాలలో ఉండే ప్రధానలక్షణాలు-మంచి ఫొటోగ్రఫీ, ఇతరపనితనమూ, డైలాగ్స్‌లో శాంతారాంగారు నటించేవాళ్లచేత చెయించే డ్రిల్లూ, రస ప్రకటనలో పెళుసూ-అందరికీ తెలిసినవే, చాలామంది హర్షించేవే

అయితే ఒక్కవిషయంమాత్రం ప్రత్యేకించి చెప్పవలసి ఉంది కాళిదాసు శకుంతలను ప్రపంచ మంతా ప్రేమించింది గనక ఆపాత్ర నేమన్నా అంటే బాగుండదేమోకాని, శకుంతలపాత్ర పెద్ద చెప్పుకోతగిన సృష్టికాదు ఆమెనుగురించి దుష్యంతుడిచేత కాళిదాసు అనాఘ్రాతపుష్పమని చెప్పించాడేగాని, ఈ అనాఘ్రాతపుష్పం ప్రణయదగ్గిర ఎన్నిలయలైనా చేస్తుంది- ముల్లు గుచ్చుకున్నట్టు నటిస్తుంది, కొంగు చెట్ల కొమ్మల కడ్డంచేస్తుంది, అన్యాపదేశంగా ప్రియుడి దగ్గిర పిడ్కోలు పుచ్చుకుంటుంది అదీకాక ఈశకుంతల ప్రణయం పొస్తే నిట్టూరుస్తుంది, మొదట తిరస్కరిస్తే దుఃఖిస్తుంది. కాళిదాసుశకుంతలకు ఇంకోమనిషిమెప్పు సంపాదించే ప్రాభవంగాని, సమయంవచ్చినప్పుడు తన కాళ్లమీద నిలబడే ఆత్మవిశ్వాసంగానిలేదు శాంతారాంగారు శకుంతలపాత్రలో ఈ ప్రాభవమూ, ఆత్మవిశ్వాసమూ, ప్రవేశపెట్టాడు. కాళిదాసు తనశకుంతల కిచ్చిన అడివిపువ్వుతాలూకు సౌకుమార్యమూ, సహజసౌందర్యమూ శాంతారాంగారి శకుంతలలో కొంత లోపించినా ఈ శకుంతలకు అధికమైన వ్యక్తిత్వం ఇచ్చినందుకు శాంతారాంగార్ని అభినందించాలి.

జయశ్రీ, ఆమెనుమించి చంద్రమోహనూ తమపాత్రలను తగినట్టుగా నిర్వహించలేకపోయినా రు. మిగిలిన పాత్రలను గురించి చెప్పేటందు కసలే లేదు. శకుంతలచెలికత్తెలు ఆధునిక కాలేజీవిద్యార్థినుల Manners కనబరిచారు. ఆశ్రమవాతావరణం అసంతృప్తికరంగా ఉంది. సంగీతం చెప్పుకో తగినట్టు లేదు.



మృత్యువు కారణం అజాగ్రత్త

శాంతి సమయంలో అవసరం యేర్పడినప్పుడల్లా పాత దవ్వాలు పీపాలకు బదులు కొత్తవాటిని అమర్చుకొంటూ రావచ్చు. వాటిని తయారు చేయడానికి ఖైదులనిన ఉక్కు తడుముకొనకుండా లభ్యమౌతూవుంటుంది. ఈనాడు అత్యవసరమైన అనేక యుద్ధ పరికరములకుగాను ఉక్కు కావలసివున్నది కనుక చమురునకని కొత్త దవ్వాలను వెంటనే అమర్చుకొనడానికి వీలులేదు; అంచేత చమురుపోయే దవ్వాలు మొదలైన వాటిని అతి భద్రంగా వాడుకోవడము చాలా ముఖ్యం.

పీపాలు చాలావరకు అధ్వాన్నమైన స్థితిలో మాకు వాపసు చేయబడుతూవున్నవి; బాగా దొబ్బలుపోయి, చాలా నిర్లక్ష్యంగా వాడిన గుర్తులు వుంటున్నవి. ఈ దవ్వులు, పీపాలు, దవ్వాలు—వీటిలో చాలా భాగము—తిరుగా ఉపయోగించడానికి వీలువదనంతగా పాడైవుంటున్నవి. అలా పాడుకాకుండా వుండేటట్లు చాలా వరకు చేయవచ్చు; ఈ రోజులలో అలా భద్రం చేయవలసి అవసరమైన యుద్ధావసరం.

చమురు పీపాలు బాలాతక్కువ

వాటిని జాగ్రత్తగా చూడండి

కొత్తవాటిని అతి శ్రద్ధగా వాడుకు చేయండి

బర్మా - షెల్ ప్రకటన

BSGK - 59.TG.

స్త్రీకి సంతానం సహజమైన కోరిక

లోధ్ర

దానిని సఫలత నొందిస్తుంది

లోధ్ర అంతటా దొరుకును

కస్తూరికుటీరం లిమిటెడ్. మదరాస్

ఆనందమయి జీవితము

"ఇది మంచి బలమును ఇరువురకును వృద్ధిచేయును."

ఈశ్వర్స్ "రత్నపురుష" ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు: 334 తంబుశెట్టివీధి, పో. బా. 150 మదరాసు.

నవల్ ఆఫీసు:-బిసెంట్‌రోడ్, బెజవాడ. బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (దక్కన్.

ప్రసిద్ధమైన హీరా టానిక్

వ్యర్థమైపోవు మీ ప్రాయమున్ను బలమున్ను పెరుగుటకు ఈ ఔషధం అమూల్యమైనమూలికలచే శాస్త్రోక్తముగ తయారుచేయబడినది

దీని సేవనచేత అతి శీఘ్రముగ నరముల దౌర్బల్యము గుణమగును. అట్లు ఒక్కవారములోగ అభివృద్ధి తెలియక యుండిన యెడల ఔషధమును వాపస్ చేసి పూర్తి డబ్బు తీసికొనవచ్చును.

మూత్రములో చక్కెర యుండుట, పురుషత్వము లేక యుండుట, వీర్యహీనము, స్వప్నస్కలనము మరియు అనేకవిధములైన మూత్రకోశమునకు సంబంధమైనరోగములు, ఆయాసము, ఆకలి లేక యుండుట, కడుపునొప్పి, మలబంధమున, ఇన్‌ఫ్లుయెంజ, మరియు ఋతుసంబంధమైన తగ్గు, ఇదియూ గాక మూత్రము సరిగా పోకయుండుట, ముట్టుదోషము, సరియైన కాలములలో గాక యుండుట, నడుమునొప్పి, బహిష్టు హెచ్చుతక్కువగుట, మరియు ఇతర ముట్టు సంబంధమైన కాయిలా, ప్రసవకాలములలో తొందరలు, వీటికి ఈ ఔషధముతో పూర్తి గుణము కనుపించును.

మలేరియా జ్వరము, న్యుమోనియా, టైఫాయిడ్ మరియు వేసాజాద్యములలో వచ్చు నరముల బలహీనమునకు ఇది ఉత్తమమైన ఔషధము.

ఏమియు రోగము లేక యుండెడి వారలకు సహితము ఈ ఔషధము ఒక్కొక్క సెల విడిచి సేవించినచో వీర్యము వృద్ధిజెందును.

40 మాత్రలు "హీరాటానిక్" సీసా 1-కి రు. 3-4-0

పోస్టుఖర్చు రు. 0-10-0 (మూడు బుడ్లు ఒకేసారి ఆర్డరుచేసినచో పోస్టేజి లేదు.)

గంభీర్ కెమికల్ & ఫార్మాస్యూటికల్ వర్క్స్,

బెంగుళూరు సిటి.

"అతనికి ఏ పనికైనను తగిన బలమున్నది!"



అతని అదృష్టముకొలదీ కొరతబడిన శక్తి తిరుగ పొందునట్లు చేయుట ఎంత ముఖ్యమో వాని తల్లికి తెలియును. ఖర్చుకాబడిన శక్తిని, పోషణ శక్తిని, విటమిన్లుగల ఆహారమే తిరిగి యిచ్చును. అట్టి యెడల విటమిన్లుగల డాల్డా తోడ్పడుచున్నది. ఆహార వస్తువులకు డాల్డాచే యివ్వబడు విటమిన్లు పోషణ శక్తిని కాపాడుచున్నవి. సౌఖ్యముగా యుండుటకు మీయొక్క ఆహారమును విటమిన్లుగల డాల్డాతో వండుడు. అదే శక్తికిని, ఆరోగ్యమునకును కారణము. డాల్డాతో జేసిన భోజనము రుచిగా యుండును.

డాల్డా—దానిలోయున్న విటమిన్లతో శరీరములను దృఢపరచి వ్యర్థపర్చబడిన శక్తిని తిరిగి యిచ్చుచున్నది . . . విటమిన్లతో నిండిన డాల్డా మంచి పోషణ నివ్వగల ఆహారపదార్థమై యున్నది. ఇది ఆహారమునకు అధిక బలము నిచ్చుచున్నది. అనేకమైన వస్తువులలో వైటమిన్ లేనందునను, బలమునిచ్చు శక్తిలేక పోవుట చేతను, డాల్డాతో ఆహారము వండుట పిన్నలకు పెద్దలకు కూడా శ్రేయస్కరమైనది.

విటమిన్లతో నిండిన డాల్డా శుద్ధవనస్పతి సంబంధమైనదని గ్యారంటీ చేయబడినది—సీలు వేసిన డబ్బాలలో మాత్రమే అమ్మబడు చున్నది

HVM. 21-392 TL

THE HINDUSTAN VANASPATI MANUFACTURING CO., LTD., BOMBAY